


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 17 మే 2024






## ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నమస్కారం

శతఘ్ని న్యూస్: ఈ నెల 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చూపించిన ప్రేమకు మనస్ఫూర్తిగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం , అభివృద్ధి , శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు అయినందుకు నా అభినందనలు. అత్యధికంగా 81.86% ఓటర్లు రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అలాగే ఎన్నికల ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియావారు, పౌర సంఘాలవారు పోషించిన బాధ్యతాయుత పాత్రకు ధన్యవాదాలు.

## పిఠాపురంలో యు.ఎస్.ఎ. ఎన్.ఆర్.ఐ. జన సైనికుల సేవలు అభినందనీయం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గంలో ఎన్.ఆర్.ఐ. శ్రీ స్వామి అనిశెట్టి ఆధ్వర్యంలో యూ.ఎస్.ఏ. ఎన్.ఆర్.ఐ. జన సైనికులు అందించిన సేవలు అభినందనీయమని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు ఒక ప్రకటనలో కొనియాడారు. పిఠాపురంలో ఎన్నికల ప్రచారం ప్రక్రియ మొదలు పెట్టిన దగ్గర నుంచి పోలింగ్ ముగిసే వరకు యూ.ఎస్.ఏ. ఎన్.ఆర్.ఐ. జన సైనికులు స్వచ్ఛందంగా సహకారం అందజేశారు. ముఖ్యంగా ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలకు చేదోడువాదోడుగా ఉన్నారు. జనసేన పార్టీ కార్యక్రమాలకు చాలా కాలంగా సహకరిస్తున్న యూ.ఎస్.ఏ. ఎన్.ఆర్.ఐ. టీం శ్రీ స్వామి అనిశెట్టి నాయకత్వంలో శ్రీ అనిల్ అనసూరు, శ్రీ సప్త గిరీష్ ఇందుగుల, శ్రీ బాల బీరం, శ్రీ శ్రీనివాస్ గంజి, శ్రీ ఓం నక్క, శ్రీ సాయి నందూరి, శ్రీ శశాంక్, పిఠాపురంలో యూ.ఎస్.ఏ. ఎన్.ఆర్.ఐ. టీంకు సహకరించిన శ్రీ చిక్కాల సుబ్రమణ్యం, శ్రీ చోడిశెట్టి వాసు, శ్రీ మాదిరెడ్డి మధు, శ్రీ గాజుల భార్గవ్, శ్రీ చిక్కాల సీతారాం, శ్రీ వాసిరెడ్డి మణి, శ్రీ ఎం.జీ. రమేష్ తదితరులకు ప్రత్యేక అభినందనలు అని శ్రీ నాగబాబు పేర్కొన్నారు.

## మరోసారి దాతృత్వం చాటుకున్న కూటమి అభ్యర్థి బొలిశెట్టి

★ వైఎస్ఆర్ సీపీ కార్యకర్తకు 10000 రూపాయలు ఆర్థిక సహాయం




శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. పోలింగ్ సమయంలో జువ్వలపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్త జయప్రకాష్ పోలీసుల తోపులాటలో గాయపడ్డారు. తోపులాటలో కాలు విరిగిపోవడంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ జువ్వలపాలెం జన సైనికులతో సంప్రదించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు అన్నారు. ఎన్నికల తర్వాత అందరూ ఒకటే అన్నారు. కష్టాల్లో ఉన్న వారికి ఎప్పుడూ తోడుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియమైన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నమస్కారం

శతఘ్ని న్యూస్: ఈ నెల 13న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఆదరించి అండగా నిలిచి మీరు చూపించిన ప్రేమకు హృదయపూర్వక ధన్యవాదాలు. పిఠాపురం నుంచి నేను పోటీ చేస్తున్నాను అని ప్రకటించగానే స్వచ్ఛందంగా తరలివచ్చి మీ కుటుంబ సభ్యుడిగా భావించి పని చేయడం ఎంతో ఆనందం కలిగించింది. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా రాత్రి 10 గంటల సమయం వరకూ పోలింగ్ లో పాల్గొని రికార్డ్ స్థాయిలో 86.63 శాతం ఓటింగ్ నమోదు అవ్వడం అనేది మీ ప్రేమను తెలియజేస్తుంది. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన సైనికులు, టిడిపి, బిజెపి కార్యకర్తలు వ్యవహరించిన తీరు అభినందనీయం.

* శ్రీ వర్మ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు

నేను పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నాను అని తెలియగానే ఎంతో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ తన సీట్ త్యాగం చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించిన పిఠాపురం టిడిపి ఇంచార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారికి, వారి కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఎన్నికల్లో వర్మ గారు అందించిన సహకారం మరువలేనిది. భవిష్యత్తులో కచ్చితంగా ఆయన చట్టసభల్లో అడుగుపెట్టి ప్రజల తరపున బలంగా పని చేస్తారని నమ్ముతున్నాను. అలాగే రానున్న రోజుల్లో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం వర్మ గారి అనుభవం వినియోగించుకుంటూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నాను. అలాగే నిన్న పుట్టినరోజు వేడుకలు చేసుకున్న శ్రీ వర్మ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. నిండు నూరేళ్ళు ఆయన ఆయురారోగ్యాలతో, ప్రజా జీవితంలో కొనసాగాలని శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి వారి ఆశీస్సులు ఆయనపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.



* సినీ కుటుంబ సభ్యుల ప్రేమ కదిలించింది

పిఠాపురంలో నేను పోటీచేస్తున్నాను అని తెలియగానే తమ సినీ కుటుంబ సభ్యుడికి అండగా ఉండేందుకు తమ సినిమాలు, ధారావాహిక లకు గ్యాప్ ఇచ్చి ముందుకు వచ్చి పిఠాపురంలో ప్రతీ గడపకు వెళ్ళి ప్రచారం చేసిన సినీ, బుల్లి తెర నటీ, నటుల ప్రేమ నన్ను కదిలించింది. నా విజయం కాంక్షిస్తూ ఎంతోమంది అగ్ర కథానాయకుల నుంచి, నవతరం నటుల వరకు అందరూ మద్దతు ప్రకటించడం సంతోషాన్నిచ్చింది. ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే దేశ విదేశాల నుండి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి తరలివచ్చి తమ మాతృభూమి అభివృద్ధి ఆకాంక్షను వెల్లడించిన ఎన్నారై జనసైనికులకు నా అభినందనలు . పిఠాపురంలో మార్పుకు ముందడుగు వేసేందుకు పనిచేసిన ప్రతీ ఒక్క నాయకుడికి, జనసైనికుడికి, వీరమహిళలకు, తెలుగుదేశం, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, పౌర సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో అందరినీ కలుపుకుంటూ పిఠాపురం నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని మాటిస్తున్నాను.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 17 మే 2024






## జయకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు


శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, టీడీపీ–బీజేపీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి నిమ్మక జయకృష్ణని మర్యాద పూర్వకంగా వీరఘట్టం జనసేన టీమ్ కలవడం జరిగింది. పాలకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు తథ్యం. జయకృష్ణ మొదటి సారిగా అసెంబ్లీకి జనసేన పార్టీ తరుపున వెళ్ళుతుండటం నియోజకవర్గం కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, చలివింద్రి జనసేన నాయుకులు గోపాల్, హరీష్, సంతు జయకృష్ణని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.




## అమెరికా నుంచి ఓటు వేయడానికి వచ్చిన జనసైనికుడు



శతఘ్ని న్యూస్: మైలవరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త చెల్లు భార్గవ్ దాదాపు రెండున్నర లక్షలు ఖర్చుచేసి అమెరికా నుండి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.









SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 17 మే 2024

